

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

మంగళవారం 15, జూలై 2025 పేజీలు - 8


# రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల 61 వేల నూతన రేషన్ కార్డుల పంపిణీ

## - 3 కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం
## - బహిరంగ సభలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి





**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల 61 వేల నూతన రేషన్ కార్డుల పంపిణీతో పాటు, 26 లక్షల మంది పేర్లను రేషన్ కార్డులలో చేర్చడం ద్వారా 3 కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం అందించనున్నామని రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు. సోమ వారం ఆయన సూర్యాపేట జిల్లా, తుంగ తుర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని తిరుమల గిరి మండల కేంద్రంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా గడిచిన 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, సన్న బియ్యంతో అన్నం పెట్టాలన్న ఆలోచన రాలే దని చెప్పారు. 3 కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని, 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రూపాయల రైతు భరోసాని ఇచ్చి రైతుల ఖాతాలో జమ చేసామని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు, 500 రూపాయలు బోనస్ ఇస్తున్నామని తెలిపారు. మహిళా సాధికారతలో భాగంగా స్వయం సహాయక మహిళా సంఘాలలోని ప్రతి ఆడబిడ్డకు రెండు చీరలు ఇస్తు న్నామని, 21 వేల కోట్ల రూపాయలను జీరో వడ్డీతో బ్యాక్ రుణాలు ఇప్పించామని, 6500 కోట్ల రూపాయల ఉచిత బస్సు ప్రయాణానికి ఆడబిడ్డ కానుకగా ఇచ్చా మని, 600 బస్సులను కొనుగోలు చేసి మహిళాల ద్వారా ఆర్టీసీకి కిరాయికి ఇప్పించేలా వారిని యజమానులను చేసామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇవ్వడమే కాకుండా, మహిళల ద్వారానే సోలార్ విద్యుత్తు యూనిట్లు ఏర్పాటు చేసే విధంగా 1000 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు ఆడబిడ్డలకి ఇచ్చి కోటీశ్వరులు చేయ నున్నామని, జిల్లా కేంద్రాల్లో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులు నడిపించి రిలయన్స్ అంబానీ లాగా పోటీపడేలామని, అమ్మ ఆదర్శ పాఠ శాల పనులను పాఠశాలలకు కూరగాయలు, వంట సరుకులు అందించే పనులను విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే పనులను వారికే అప్పగించామని, ఉపాధ్యాయుల హాజరును తీసుకునే పనిని కూడా వారికి అప్పగించమన్నారు. రెండున్నర సంవత్స రాలు పూర్తయ్యేలోపు లక్ష మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తుంగతుర్తి నియోజకవర్గానికి దేవాదుల ద్వారా గోదా వరి జిల్లాలు తీసుకువచ్చి సస్యశ్యామలం చేస్తామని, ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బునాది గాని కాలువలను పూర్తి చేస్తామని తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు రానున్నాయని, తమ ప్రభుత్వం దేశంలోనే ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఏకైక రాష్ట్రమని, 100 ఎండ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో జనగణన, కులగనున చేసి దేశానికి ఆదర్శంగా నిలిచామని, స్థానిక సంస్థల ఎన్నిక ల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రతిష్టాత్మకమైన సన్న బియ్యం పథకంతో పాటు,

మిగతా 2లో

# మండల ప్రత్యేక అధికారులు వారి పరిధిలోని కేజీబీవీల పాఠశాలలు సందర్శించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో**

మండల ప్రత్యేకాధికారులు వారి పరిధిలోని కెజిబివిలు పాఠశాలలను సందర్శించాలని, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని తప్పనిసరిగా మధ్యాహ్న భోజనం తనిఖీ చేయాలి. భవిత కేంద్రాల మెటీరియల్ స్టాక్ రిజిస్టర్ల నిర్వహణ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్ర మంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం వివిధ అంశాలపై జిల్లా అధికారు లతో సమీక్షించారు. ప్రస్తు తం వాతావరణం వేసవి లాగ ఉన్నందున భవిత సెంటర్లో, కేజీబీవీ స్కూళ్లలో మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని, మండల విద్యాశాఖ అధికారు లు, విద్యాశాఖ సిబ్బందిని కోరారు. మండల ప్రత్యేక అధికారులు భవిత సెంటర్లలో వచ్చిన మెటీరియల్ ను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్‌లో సంతకం చేయాలని చెప్పారు. అనంతరం పరిశ్రమలు, వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. కాగా ఈ సోమవారం మొత్తం (138) ఫిర్యాదులు రాగా, రెవిన్యూ శాఖకు (82), జిల్లా అధికారులకు (56) వచ్చాయి. అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ పీడీ రాజకుమార్, ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి, పరిశ్రమల శాఖ అధికారి కోటేశ్వరరావు జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ హనుమంతరావు

గుండాల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులను, సర్వేనెంబర్ ప్రకారం క్లుప్తంగా పరిశీలించి దరఖాస్తుదారులు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. భూభారతి దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామన్నారు. అనంతరం భూభారతి దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియపై ఆరాతీసి పెండింగ్‌లో ఉన్న మిగతా ద రఖాస్తులను కూడా పూర్తి చేసి ప్రతి లబ్ధిదారునికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామన్నారు. మండలంలో నిర్మాణం జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్లపై ఆరా ఆరాతీసి ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. ఇందిర్మ ఇండ్లు త్వరగా నిర్మించి లబ్ధిదారులు బిల్లు తీసుకోవా లన్నారు. ఇండ్ల నిర్మాణం జరుపుకునే విధంగా సంబంధిత అధికారులు వారికి అందుబాటులో ఉండి ఇండ్లు నిర్మించుకునే విధంగా ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీచేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య



# నెర్మట గ్రామంలో పీర్ల పేరుతో కబ్జాలకు పాల్పడుతూ అమ్ముకుతింటున్న వైనం

## తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేత

చండూర్, మేజర్‌న్యూస్ : మండలంలోని నెర్మట గ్రామంలోని పీర్ల కొట్టాలకి (సవార్ల కొట్టం) కేటాయించిన స్థలాలని అమ్ముకొని పూర్వపు స్కూల్ (పాఠశాల), గ్రామపంచాయతీ, నేడు అంగన్వాడీ సెంటర్ ఆట స్థలమును కొందరు ఆకతాయి గాళ్లను పెట్టుకొని దౌర్జన్యంగా కబ్జాకు పాల్పడుతూ, గ్రామంలో సమస్యలు సృష్టిస్తున్నారని సోమవారం తహసీల్దార్ నిర్మలకి వినతిపత్రం అందజేశారు. అంతేకాకుండా గతంలో సవార్లకి కేటాయించిన స్థలం ఒక ముదిరాజుకి అమ్మి,మరోసారి సవార్లకి కేటాయించిన స్థలమును ఒక గౌడకి అమ్మి ఆర్థికంగా లబ్ధిపొంది వీరు సొమ్ముచేసుకున్నారు. నాడు కొత్తగా వారు ఉండుటకు ఒక ప్లాటు, పీర్ల కోసమని ఒక ప్లాటు కేటాయించి, రెండు ప్లాట్లు ఒకే దగ్గర కేటాయించారు. అదే విదంగా అమ్ముకొని సొమ్ముచేసుకొనుటకు ఆర్థికంగా లాభలకి అలవాటు పడిన వీరు కొందరిని ప్రలోభపెట్టి కాళీగా ఉన్న గ్రామ అవసరాలకు అనుగుణంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను కబ్జాకు పాల్పడుతూ సమస్యలు సృష్టిస్తూ అమ్ముకుంటున్నారు. గతంలో తోడు లేని వృద్దులకు ఉండుటకు అనువైన స్థలం, ఇల్లు కూలిపోయిన ఇల్లులేని వారు కొంతకాలం గడుపుటకు నీడనిచ్చు స్థలం ఇలాంటి



చరిత్ర కలిగిన ఈ స్థలమును కబ్జాకు పాల్పడుతామంటే ఊరుకునేది లేదని నెర్మట గ్రామప్రజలు ముక్తకంఠంతో ధ్వజ మెత్తారు. అక్రమాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నారపాక దశరథ, మాజీ ఉపసర్పంచ్ దాసరి ఆంజనేయులు, కొంపెల్లి అనిల్ గౌడ్, కట్టా శివానంద్, దాసరి రవీందర్, రవితేజ, వేణుగోపాల్, శివ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల 61 వేల నూతన రేషన్ కార్డుల పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)

నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషమని అన్నారు. గత పదేళ్లలో ఒక రేషన్ కార్డు ఇవ్వలేదని, తాము 80% జనాభాకి సన్న బియ్యంతో కడుపునిండా అన్నం పెడుతున్నామని అన్నారు. దేవాదుల ప్యాకేజీ- 6 పనులు ఆగిపోయాయని, తుంగతుర్తి, పాలకుర్తి, స్టేషన్ ఘనపూర్, వర్ధన్నపేట నియోజకవర్గాలకు 200 కోట్లు మంజూరు చేయాలని కోరారు. కేతిరెడ్డి ఫీడర్ ఛానల్ పూర్తికి నిధులు మంజూరు చేయాలని, రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణలో గత వానాకాలం, యాసంగి సీజన్లో కలిపి రెండు కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండించామని, నీటిపారుదల విషయంలో తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు. జిల్లా ఇన్చార్జి మంత్రి ,రాష్ట్ర ఎస్సీ,, ఎస్టీ ,మైనార్టీ శాఖల మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నూతన రేషన్ కార్డుల పంపిణీతో పేదల కళ్ళల్లో సంతోషం కనబడుతున్నదని, బీసీలకు 42% రిజర్వేషన్, ఎస్సీల వర్గీకరణ, సన్న బియ్యం పంపిణీ, 60 వేల మందికి కొత్త ఉద్యోగాలు కల్పన వంటి ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం రైతాంగ పోరాటానికి, రజాకార్ల వ్యతిరేక పోరాటానికి అడ్డా అని, తుంగతుర్తిని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని, బిక్కేరు వాగుకు బ్రిడ్జి మంజూరు చేశామని, అడ్డగూడూరు బోల్లోని గూడెం రహదారిని మంజూరు చేసామని తెలిపారు. 12000 కోట్లతో హ్యామ్ రోడ్లు, 17వేల కోట్లతో పంచాయతీరాజ్ రహదారులను మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి హ్యామ్ విధానంలో నిర్మించేలా చేపట్టనున్నామని మంత్రి తెలిపారు. శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్ మాట్లాడారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మాట్లాడుతూ 13 గ్రామాలకు ఎస్సారెస్పీ దేవాదుల ద్వారా సాగునీరు ఇవ్వాలని, అలాగే ఎస్ఆర్ఎస్పీ ద్వారా చెరువులకు నీరు వెళ్లేందుకు కాలువలు అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అంతేకాక 49 కోట్ల 50 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలను మహిళలకు అందజేశారు. అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ 1170.00 లక్షలతో 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించనున్న గోదాంకు,నాగారంలో 11.25 కోట్లతో నిర్మించనున్న తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం, పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాలకు, అడ్డ గూడూరులో 11.25 కోట్లతో నిర్మించనున్న తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం, పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాలకు, 5.30 కోట్ల విద్యా శాఖ నిధులతో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాంనాయక్, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, డోర్నకల్ శాసనసభ్యులు డిప్యూటీ స్పీకర్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు మురళి నాయక్, పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి, శంకర్ నాయక్, లక్ష్మారెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటకు తరలివెళ్లిన బిజెపి నాయకులు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన నారపరాజు రామచందర్‌రావు జిల్లాల పర్యటనలో భాగంగా సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే బిజెపి కార్యకర్తల సమావేశానికి బిజెపి పట్టణ అధ్యక్షులు కొండా హరీష్‌గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు తరలివెళ్లారు. తరళివెళ్లిన వారిలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతలపూడి ఉమా మహేశ్వర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కుందూరు కోటిరెడ్డి,ఇంటి రవి,కొల్లోజు నాగేంద్రచారి, లక్ష్మణ్,కంటు నాగరాజు, జనార్ధన్‌రెడ్డి,మురళీ,అరవిందసింగ్ పాల్గొన్నారు.

# రక్తదానంతో ప్రాణాలను కాపాడవచ్చు



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ః ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని జనచైతన్య ట్రస్టు నిర్వాహకులు పార సాయి, పిల్లి శివశంకర్‌లు అన్నారు.సోమవారం పట్టణంలోని ఒక హాస్పటల్‌లో చంద్రునాయక్ అనే రోగికి ఏబి పాజిటివ్ రక్తం అత్యవసరం నిమిత్తం భూక్యా కోటేష్ జనచైతన్య ట్రస్ట్ నిర్వాహకులను సంప్రదించడంతో వారు వెంటనే స్పందించి ఏబీ పాజిటి వ్ బ్లడ్‌గ్రూప్ రక్తదాత అయిన జనిగ వినయ్‌యాదవ్‌తో మాట్లాడి హాస్పటల్‌కు రప్పించి రక్తదానం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు సంవత్సరానికి రెండుమూడు సార్లు రక్తదానం చేయవచ్చన్నారు. రక్తదానం చేసిన వినయ్‌ను అభినందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రమేష్, జయంత్, కాశీవిశ్వనాథ్, సాయి, గౌతమ్ పాల్గొన్నారు.

# శివాలయంలో స్పటిక లింగానికి పూజలు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి అనుబంధ ఆలయం శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వరుని ఆలయంలో సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు. యాదాద్రి శ్రీలక్ష్మీ నారసింహ స్వామి వారి ఆలయంలో నిత్య పూజలు కొనసాగుతున్నాయి. యాదాద్రి కొండ పై అనుబంధ దేవాలయం శివాలయంలో పర్వత వర్ధిని శ్రీ రామలింగేశ్వరుడుకి అర్చకులు రుద్రాభిషేకం, రుద్ర హెూమం ప్రత్యేక పూజలు చేశారు. పార్వతీ దేవిని కొలుస్తూ శివాలయం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలోని అర్చకులు కుంకుమార్చన జరిపారు. ఉదయం, శివునికి అభిషేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో బిల్వ పత్రాలతో, ప్రత్యేకంగా అలంకరించి, స్వామి వారిని ఆరాధించారు. వేద మంత్రోచ్ఛారణ చేత ప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని కొలిచారు. అనంతరం స్వామి వారిని భక్తులకు దర్శింప చేశారు.



# వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః స్థానిక వాసవిక్లబ్, వాసవివనిత క్లబ్ లెజెండ్ వారి ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మిచే ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు 100 పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అదే విధంగా 10వ తరగతి ఫలితాల్లో జిల్లా ఫస్ట్ వచ్చిన విద్యార్థులకు గవర్నర్ విజయలక్ష్మి వెండి కాయిన్స్ అందచేశారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పొలిశెట్టి నరసింహారావు విద్యార్థులకు వెయ్యి రూపాయల చొప్పున నగదును అందచేశారు. వాసవిసత్రంలో పది మంది మున్సిపల్ కార్మికులకు చీరలు బహుకరణతో పాటు ఒక పోస్టుమ్యాన్ ,పేపర్ బాయ్‌కు సన్మానం చేశారు.పేద ఆర్యవైశ్య మహిళలైన ముగ్గురికి నగదు బహుకరణతో పాటు ఒకరికి 25 కేజీల బియ్యం, కూరగాయలు, కిరణా సరుకులు పంపిణీ చేశారు.మట్టపల్లి రాజ్యలక్ష్మి గోశాలకు 6 ఫ్యాన్లు బహుకరణ,వికలాంగ విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిక్కుమల్ల కృష్ణ, వెంపటి శబిరి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు మాత్రమే సభ్యులుగా ఉండి వాసవిక్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు అన్ని వర్గాల వారికి సేవచేయడం ఒక ఆర్యవైశ్యులకు మాత్రమే వాసవిక్లబ్ ద్వారా సేవలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ అధ్యక్షులు కరాలపాటి పాపారావు,వీరవల్లి కొండలుర,వనితక్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పొలిశెట్టి ఝాన్సీరాణి,వెంకటేశ్వర్లు, ప్రవలిక,హరీష్,లీల, రమేష్, ఓరుగంటి నాగేశ్వర రావు,ఊరె వెంకయ్య, దాస నాగేశ్వరరావు, సతీష్, నరేష్, నరసింహారావు, మట్టపల్లి శ్రీమన్నారాయణ, శ్రీనివాసరావు, సతీష్, ప్రవీణ్, నర్సింహారావు, చిరంజీవి,స్వామి, గోపి, చేపూరి అనంతరాములు, చేపూరి లక్ష్మణరావు పాల్గొన్నారు.



# దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా చూడాలి

## – అదనపు కలెక్టర్ వీరారెడ్డి



భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : ప్రజావాణిలో వచ్చిన అర్జీలకు సత్వర పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 70 అర్జీలను, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కలసి అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 57, జిల్లా పంచాయతీ శాఖ 3, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 3,సర్వే ల్యాండ్స్ 2, కోపరేటివ్, ఎలక్ట్రిసిటీ, మున్సిపాలిటీ, జిల్లా సంక్షేమ శాఖ, సివిల్ సప్లై శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే



***భువనగిరి జిల్లా బ్యూరో***


నాగర్ కర్నూల్ ఎంపీ, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ డాక్టర్ మల్లు రవి పుట్టినరోజు సందర్భంగా వారి నివాసములో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్.

# ఎమ్మెల్యే సామెల్ జన్మదిన వేడుకలు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఎమ్మెల్యే మందుల సామేల్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాటిమట్ల చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఎమ్మెల్యే సామెల్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. మోత్కూరు పట్టణంతోపాటు వివిధ గ్రామాల నుంచి తిరుమలగిరి సభకు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరువీధి ఉత్సవ సేవ



భువనగిరి రూరల్, మేజర్‌న్యూస్ : స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంత రహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు.

# కోక బిక్షంకు ఆత్మీయ సన్మానం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన ఆర్.ఎం.పీ డాక్టర్ కోక బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోక బిక్షం ఇటీవల పయనీర్, మనం ఫౌండేషన్ జాతీయ అవార్డులు, ప్రశంస పత్రాలు పొందిన సందర్భంగా సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎం.ఈ.ఓ, ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి ఆత్మీయ సన్మానం చేశారు. గత 5 సంవత్సరాల నుంచి సామాజిక సేవలు నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న కోక బిక్షంను అభినందించారు. ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దేవినేని అరవింద రాయుడు, తౌర్ర ఉప్పలయ్య, మేకల శశికుమార్, మొల్కల వెంకటేశ్వర్లు, మర్రి జయశ్రీ, రాంప్రసాద్, వెంకటాచారి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సభ కోసమే పాఠశాలల బంద్



మోత్కూర్, మేజర్‌న్యూస్ : గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి సభ కోసమే ప్రవేట్ పాఠశాలలకు సెలవులు ఇచ్చి బస్సులను వాడుకోవడం ఎంతవరకు సమంజసం అని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే అరాచకపాలన అనడానికి మరొక్క ఉదాహరణ తుంగతుర్తి సభ అని, సభను విజయవంతం చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం చేత పనిచేయించుకోవడమే అన్నారు. సభకు రావాలని గ్రామాల్లో ప్రజలను భయభ్రాంతులకు గిరిచేస్తూ రాకపోతే మీ రేషన్ కార్డు,పెన్షన్ తీసివేస్తామని బెదిరించడం, బిఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయడం పిరికిపంద చర్య అని అన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయ చేతగాక,అడ్డగోలు మాటలతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం జలాలను ఆపకుండా అందిస్తే ఈ ప్రాంతం ఇలాఎడారిలా మారేది కాదన్నారు. పదవుల కోసం కాకుండా ప్రజలకోసమే పనిచేసే ప్రభుత్వం అయితే మాడిపోతున్న మొక్కలు, ఎండిపోతున్న పొలాలను చూసిన ముఖ్యమంత్రి వెంటనే కాళేశ్వరం జలాలు ఈ ప్రాంతానికి విడుదల చేయాలన్నారు.

### అనాధ పిల్లలకు అండగా

# సిపిఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ చిల్పకుంట్ల గ్రామ కమిటీ



నూతనకల్, మేజర్‌న్యూస్ : గత ఆరు సంవత్సరాల క్రితం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన పంతం పర్శ అనారోగ్య కారణాల వల్ల మృతి చెందాడు.గత రెండు నెలల క్రితం వారి భార్య పంతం సుభద్ర కూడా మృతి చెందింది.కాగా వీరికి ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు.తల్లి,తండ్రుల మృతితో పిల్లలు అనాధలు కావడం జరిగింది. వారికి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ చిల్పకుంట్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో 13500/- రూపాయలను ఆర్థిక సహకారంగా సోమవారం అందించారు. భవిష్యత్తులో పిల్లలకు ఏ విషయంలో అయిన మా పార్టి అండ దండలు ఎల్లపుడు ఉంటాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పెద్దింటి రంగారెడ్డి, మందడి భూపాల్ రెడ్డి, ముప్పని సుదర్శన్ రెడ్డి, పార్టీ గ్రామ కార్యదర్శి దగ్గుల మల్లయ్య, దేశోజు మధు,ముండ్ల మల్లయ్య, కూసు లింగయ్య,బోలాగని రమేష్, ఇరుగు ప్రవీణ్, పంతం సుధాకర్,పంతం శ్రీను,బత్తుల రామచంద్రు,కట్ట సేనారెడ్డి, జటంగి సౌనయ్య, గునుగంటి వెంకన్న, పులుసు రాములు, పులుసు మల్లయ్య పాల్గొన్నారు..

# సీఎం బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

నూతనకల్, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రంలో జరుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి బాట రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేయుచున్న సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన సంఘాల నాయకులు,కార్యకర్తలు,ఎన్ ఎస్ యు ఐ అనుబంధ సంఘాల నాయకులు సోమవారం భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేద ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని,ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలన్నీ అందజేయబడుతున్నాయని మునుపెన్నడూ లేని విధంగా రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ, రైతు భరోసా, పేదలకు సన్న బియ్యం అందజేత, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడం, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ వంటి కార్యక్రమాలతో రేవంత్ రెడ్డి పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు దిగ్విజయంగా పయనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, యువజన సంఘాల నాయకులు, ఎన్ ఎస్ యు ఐ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.







సూర్య



# కమిటీ సభ్యులకు ఐ.డి కార్డు అందజేత

## తెలంగాణ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్‌ను డాన్సర్లు సద్వినియోగం చేసుకోవాలి

### సినీ కొరియోగ్రాఫర్ గణేష్




మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ జిల్లా డాన్సర్లు సద్వినియోగం చేసుకోవాలని సినీ లెజెండ్ కొరియోగ్రాఫర్ గణేష్ మాస్టర్ అన్నారు. సోమవారం హైదరాబాద్ ఎస్సార్ నగర్‌లోని భాను వరల్డ్ స్టూడియోలో నల్గొండ జిల్లా డాన్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా డాన్స్ పోర్ట్ కమిటీ సభ్యులకు నల్గొండ జిల్లా డాన్స్ మాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు పాత బోయిన శేఖర్ ఆధ్వర్యంలో ఐడి కార్డులను కమిటీ సభ్యులకు అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ అనేది జిల్లా రాష్ట్రస్థాయిలోనే కాకుండా దేశంలోనే ఉందని, దీని ద్వారా డ్యాన్సును ప్రొఫెషనల్‌గా ఎంచుకున్న వారికి చాలా అవకాశాలు కల్పిస్తుందని వారన్నారు. అనంతరం గణేష్ మాస్టర్‌ని నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా సెక్రెటరీ కలకొండ రాము, జిల్లా ట్రెజరి వీరు, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు అలుగుబెల్లి వెంకట్, ఏడు కొండలు, హనుమంతు, రాహుల్, శివ తదితరులు పాల్గొన్నారు.

# పొడి చెత్త, తడి చెత్త పై ప్రజలకు అవగాహన

భువనగిరి జిల్లా బ్యూరో




రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు 43వ రోజు అయినందున భువనగిరి పురపాలక సంఘంలో మున్సిపల్ కమిషనర్ రామ లింగం వివిధ వార్డులలో పర్యటించి ఈ క్రింద తెలిపిన వివిధ పనులను చేపట్టడం జరిగింది. వార్డు వార్డులో అనగా వార్డు నెం. 1, 10, 15, 18, 26, 28, 33లలో యందు తడి చెత్త అనగానేమి పొడి చెత్త అనగానేమి వివరముగా ప్రతి గృహిణికి వివరించి, పారిశుధ్య వాహనానికి ఏ విధంగా అందించాలో వారికి వివరంగా వివరించడం జరిగింది. ప్రతిరోజు క్రమం తప్పకుండా దోమల నివారణకై ఇట్టి వార్డులలో స్ప్రే చేయించడం, నిల్వ ఉన్న నీటి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుంది. రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి పిచ్చి మొక్కలను, చెత్తాచెదార మును శుభ్రం చేయడం జరుగుతుంది. దోమల నివారణకై నిల్వ ఉన్న నీటి పాత్రలను, నీటి గోళాలను, టైర్లు ట్యూబులు ఇతర పరిసరాలలో ఉన్నటువంటి నీటిని శుభ్రం చేయడం జరిగింది. కమర్షియల్ అసెస్మెంట్ కలిగి యుండి ట్రేడ్ లైసెన్స్ లేని వాటిని గుర్తించి అటు గుర్తించిన వాటికి వెంటనే జరుగుతున్నది. అదేవిధంగా భువన్ సర్వే కార్యక్రమంలో భాగంగా అండర్ అస్సెస్డ్ వాటిని గుర్తించి వాటి యొక్క కొలతలు తీసుకుని భువన్ సాటిలైట్ యాప్ ద్వారా ఆన్‌లైన్ చేయొచ్చు పన్నులు విధించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి, రెవెన్యూ ఇన్స్ పెక్టర్స్, శానిటరి ఇన్స్‌పెక్టర్, వార్డు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపోడ్ మండలంలో పీఆర్టియు సభ్యత్వ నమోదు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : పీఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, పత్రిక ఉపసంపాదకులు కాలం నారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జాన్ రెడ్డిల ఆధ్వర్యంలో గుర్రంపోడు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్, కేజీబీవీ పాఠశాలలు మండలంలోని నడికూడ, చేపూరు,పాల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల యందు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఆర్టియు సంఘం బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టియు గుర్రంపోడు మండల అధ్యక్షుడు ఎండీ గౌస్, ప్రధాన కార్యదర్శి వద్దిరెడ్డి మధుసూదన్ రెడ్డి, జిల్లా అసోసియేట్ కిరణ్ కుమార్,జిల్లా సంఘ బాధ్యులు, మండల బాధ్యులు తీగల యాదయ్య,మోపూరి భద్రారెడ్డి, వలిశెట్టి సత్యం అజ్మత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రుణమాఫి నేతన్న భరోసా పథకాల పై నిబంధనలు సవరించాలి



భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : చేనేత కార్మికుల కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన చేనేత రుణమాఫి, నేతన్న భరోసా పథకాలలో నిబంధనలు సవరించాలని కోరుతూ చేనేత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు పాల్గొని మాట్లాడుతూ చేనేత సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన చేనేత పథకాలు కఠిన నిబంధనల కారణంగా పేద చేనేత కార్మికులకు అందడం లేదని, చేనేత రుణమాఫి పై, బ్యాంకు డాక్యుమెంట్ ఉంటేనే రుణమాఫి వర్తిస్తుందనే నిబంధనతో, బ్యాంక్ అధికారులు డాక్యుమెంట్లు భద్రపరచక పోవడం వారి నిర్లక్ష్యం వల్ల డాక్యుమెంట్లు దొరుకక పోవడం కారణంగా చాల మంది నిరుపేద కార్మికులు నష్ట పోతున్నారు. నేతన్న భరోసా ప్రభుత్వం ప్రకటించినప్పటికి నేత కార్మికుడు సంవత్సరానికి పది వార్పులు నేస్తేనే ఈ పథకం వర్తిస్తుందన్న నిబంధన సరికాదని, నూలు రంగులు ముడి సరుకుల ధరలు పెరిగి, నేసిన బట్టలు అమ్మకాలు లేక మగ్గాలు నడవని పరిస్థితి ఉందని, ఈ పరిస్థితిలో పది వార్పులు నేసిన వారికే ఈ పథకం వర్తిస్తుందన్న నిబంధనతో చాల మంది నిరుపేద కార్మికులకు అందకుండా పోయే అవకాశం ఉందని, ప్రభుత్వం పునరాలోచన చేసి నిబంధనలు సరిచేసి జియోట్యాగ్ కలిగి మగ్గం నేస్తున్న ప్రతి చేనేత కార్మికునికి ఈ పథకాలు అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహా, చేనేత కార్మిక సంఘం నాయకులు చింతకింది సోమరాజు, తుమ్మ శ్రీను, ముషం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఐబిఎస్ఎస్ పట్టణ అధ్యక్షులుగా భూక్యా మహేష్ నాయక్



చివ్వెంల, మేజర్‌న్యూస్ : ఆల్ ఇండియా బంజార సేవా సంఘ్ పట్టణ అధ్యక్షులుగా భూక్యా మహేష్ నాయక్ ఎన్నికయ్యారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బంజార భవన్‌లో జరిగిన జిల్లా కమిటి సమావేశంలో పట్టణ కమిటిని జిల్లా అధ్యక్షులు గుగులోతు నాగు నాయక్ ప్రకటించారు. పట్టణ ప్రధాన కార్యదర్శిగా వాంకుడోతు బాలు నాయక్, ఉపాధ్యక్షులుగా బానోతు నాగు నాయక్‌లను నియమించారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో ఎఐబిఎస్ఎస్ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. లంబాడీల సమస్యలపై రాష్ట్ర, జిల్లా కమిటిల ఆదేశాలు, సూచనలు పాటిస్తూ ముందుకు సాగుతామన్నారు. తమ నియామకానికి సహకరించిన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లూనావత్ పాండు నాయక్, సీనియర్ నాయకులు ధరావత్ వీరన్న నాయక్, జిల్లా అధ్యక్షులు గుగులోతు నాగు నాయక్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన వారిని బంజార నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

### మాజీ ప్రజాప్రతినిధులను

# ముందుస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య

### – మాజీ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : తుంగతుర్తిలో నిర్వహించే సిఎం రేవంత్ రెడ్డి సభను దృష్టి పెట్టుకుని ఆదివారం సాయంత్రం నుండే నియోజకవర్గవ్యాప్తంగా బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులను, బిఆర్ఎస్ శ్రేణులను ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని మాజీ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. సోమవారం పోలీసులు బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులను, నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్టేషన్‌కు తరలించారు. అనంతరం ఆయన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నభీతో కలసి మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి మీటింగ్‌ను ఎక్కడ అడ్డుకుంటామని బిఆర్ఎస్ పార్టీ ప్రకటించినప్పటి కూడా నియోజకవర్గంలోని ఏడు మండలాలు, రెండు మున్సిపాలిటీల వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్టేషన్‌లో నిర్బంధించడం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనాపరమైన వైఫల్యాలతో ప్రభుత్వంలో భయం మొదలైందన్నారు. పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న బిఆర్ఎస్ నాయకత్వానికి గులాబీ సైనికులకు ఉద్యమాలు,పోరాటాలు, అరెస్టు, జైల్లు కొత్త ఏమీకాదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రజల పక్షాన పోరాటం ఆపుతాం అనుకోవడం ప్రభుత్వ అవివేకానికి నిదర్శనమని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో నిరుద్యోగులు, యువకులు, విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు ఆటో కార్మికులు, రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తారని అన్నారు. అరెస్టు అయిన వారిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ అలీ, మల్లేపల్లి నరసింహారావు, సైదులు, దుగ్గి నరసింహారావు పాల్గొన్నారు.

# ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న మండల విద్యాధికారి బాలునాయక్



## ఫిర్యాదు చేసిన పట్టించుకోని డీఈవో
## లక్షల్లో ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం
## జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన అజయ్

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండలంలో సెప్టెంబర్ 2024 సంబంధించిన మధ్యాహ్న భోజనం బిల్లులు సంబంధించిన జిల్లా విద్యాశాఖ అధికారి ప్రొసీడింగ్ ప్రకారం చేయవలసిన బిల్లులను మిర్యాలగూడ స్థానిక ఎంఈఓ, డీఈవో ప్రొసీడింగ్‌ని పరిగణలోకి తీసుకోకుండా తన ఇష్టారాజ్యంగా 2 సెప్టెంబర్ 2024 బిల్లులు చేయడం జరిగింది. ఎంఈఓ సంబంధిత ఏజెన్సీ వారి నుంచి కుక్, హెల్పర్, సిసిహెచ్ ఏజెన్సీ అకౌంట్లో అమౌంట్ జమ చేయడం జరిగింది. అమౌంట్ ని రెండోసారి జమ చేసి సుమారుగా 2 70,000 రూపాయలను తిరిగి ఫైనాన్షియల్ ఇయర్ అయినటువంటి 31 మార్చ్ 2025 నాటికి తిరిగి ఆ యొక్క అమౌంట్ ని చలానా రూపంలో చెల్లించాల్సింది ఉండగా, నేటి వరకు చెల్లించలేదు మిర్యాలగూడ ఎంఈఓ తన ఇష్టారాజ్యంగా ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఇట్టి విషయం ని డి ఈ ఓ దృష్టికి తీసుకెళ్లగా నేటి వరకు ఎలాంటి చర్యలు గాని చలానా గాని ప్రభుత్వానికి కట్టించలేదు. మధ్యాహ్న భోజనం ఏజెన్సీ గుడ్ల బడ్జెట్ 9వ తరగతి 10వ తరగతి బడ్జెట్ డిసెంబర్ నుంచి నేటి వరకు బిల్లులు రాకపోవడం వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. తమరు చొరవ తీసుకొని మధ్యాహ్న భోజనం బిల్లులు చేపించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని కోరారు. మిర్యాలగూడ మండలంలో మధ్యాహ్న భోజన పథకంలో జరిగినటువంటి అవకతవకలకి సంబంధించి పూర్తిస్థాయి విచారణ జరిపి స్థానిక ఎంఈఓ బాలు నాయక్ పై చర్యలు తీసుకోవాలని నేరెళ్ల అజయ్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి ఫిర్యాదు చేయడం జరిగినది.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను సకాలంలో నెరవేర్చి

# చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని హెచ్చరించిన బీఆర్ఎస్ నాయకులు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నల్గొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఉన్నప్పుడు పరిపాలన ఎంత మంచిగా ఉందో మీ అందరికీ తెలిసిన విషయమే, కేంద్ర ప్రభుత్వ నిధులు ఆ గ్రామాలకు ఎంత వస్తే దానికి సరి సమానంగా రాష్ట్ర ప్రభుత్వ నిధులు ప్రతి నెల కేసీఆర్ తప్పకుండా వారికి అందజేసి గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రత అదే విధంగా ఆ కార్మికుల యొక్క జీతభత్యాలు వాటన్నిటిని కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి పరిశుభ్రమైన వాతావరణంలో గ్రామ పరిపాలన కొనసాగింది. కానీ ఈనాడు ఆ పరిస్థితి ఎక్కడ కూడా కనబడటం లేదు. హరితహారంలో ఏవెన్యూ ప్లాంటేషన్ ఎక్కడా లేదు అదే విధముగా పరిశుభ్రత అనేది ఏ గ్రామ పంచాయతీలో కూడా కనబడటం లేదు. మోరులు తీసే వాళ్ళు లేరు బల్బులు పోతేబల్బులు వేసేవారు లేరు. ప్రస్తుత ముఖ్యమంత్రికి ఏ సబ్జెక్టు మీద అవగాహన లేదు, ప్రాజెక్టుల మీద లేదు, గ్రామ పరిపాలన మీద లేదు స్థానిక సంస్థలు వాటి మీద కూడా లేదనీ వాపోయారు. మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు మాట్లాడుతూ సాగర్ ఎడమ కాలువ నుండి నీటిని మొత్తం కూడా ఖమ్మంబి పాలేరుకు తరలిస్తా ఉంటే మన జిల్లాకు భారీ నీటిపారుదుల శాఖ మంత్రి ఉన్నా కూడా మన ప్రాంత ఆయకట్టు రైతులకు నీరును అందించడం లేదు. త్వరితగతిన మన ప్రాంత ప్రజలకు నీళ్ళని విడుదల చేయాలని కూడా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామన్న ఈ ప్రభుత్వం ఆ మాటను నిలబెట్టుకోవాలని బీసీల పక్షాన మాట్లాడారు. అదేవిధంగా రాష్ట్రంలో పరిపాలన అంతా కూడా అస్తవ్యస్తం గా మారిందని ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడంలేదని కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప వీరి ప్రభుత్వం ఎన్నిక అయి రెండు సంవత్సరాలు కావస్తున్నా కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నదని ఘాటుగా విమర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, ధనావత్ బాలాజీనాయక్, ఎండి.మోశిన్ అలీ, ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఆంగోతు హాతిరాం నాయక్, ఎండి యూసుఫ్, చౌగాని బిక్షం గౌడ్, మట్టపల్లి సైదయ్య యాదవ్, నంద్యాల శ్రీరామ్ రెడ్డి, కట్టా మల్లేష్ గౌడ్, పేరాల కృపాకర్ రావు, నినావత్ కోటి నాయక్, పూనాటి లక్ష్మీనారాయణ, చిర్రా మల్లయ్య యాదవ్, గోపాల్ రావు, పెండ్యాల పద్మ, కోదాటి రమ, బచ్చు సాయన్న, రామకోటి, నాగరాజు, తిరందాసు విష్ణు, మాలోతి కిషన్ నాయక్, దసురు నాయక్, జాన్సన్, శ్రీనివాస్, ధీరావత్ రవి నాయక్, మాలోతు రవీందర్ నాయక్, షేక్ ఫయాజ్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ అందజేసిన పందుల సత్యం గౌడ్



చండూరు, మేజర్‌న్యూస్ : మున్సిపల్ కేంద్రంలో ఒకటవ వార్డు పరిధిలోని హనుమాన్ దేవాలయం పక్కన ఉన్న అంగన్వాడీ కేంద్రంలో చిన్న పిల్లలకు ఇబ్బంది కలుగకుండా భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ తన సొంత నిధులతో ఫ్యాన్‌ని అందజేశారు. మును ముందు ఏ అవసరాలు ఉన్నా తన వంతు సహకారం ఉంటుందని తెలియజేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో ఇతర సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. సొంత భవనం లేనికారణంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి, పట్టణ ప్రధాన కార్యదర్శి భూతరాజు స్వామి, ఉపాధ్యక్షులు కోమటి ఓంకారం, కోశాధికారి మంచుకొండ సాగర్, దోటి లింగస్వామి, అంగన్వాడీ టీచర్లు పి.సునీత, యస్.జగదీశ్వరి, బి.కేదారి, అంగన్వాడీ ఆయా యస్ కె మునీషా బేగం, సరస్వతి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని వినతి



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : జర్నలిస్టుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ టిఎస్‌జెఏ యూనియన్ ఆధ్వర్యములో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావుకు వినతిపత్రం అందజేసినట్లు టిఎస్‌జెఏ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కందుకూరి యాదగిరి, జిల్లా అధ్యక్షులు గుంటి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం బాలాజీ గార్డెన్‌లో బిజెపి పార్టీ సమావేశానికి హాజరైన రాష్ట్ర అధ్యక్షులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతి ఒక్క జర్నలిస్టుకు ప్రతి రోజు ఒక లీటర్ ఉచిత పెట్రోల్, ఏడాదికి ఉచితంగా నాలుగు గ్యాస్ సిలిండర్లు, ఏ ప్రాంతానికైనా ఉచితంగా ప్రయాణించడానికి రైల్వే పాసులు ఇవ్వాలని, ప్రతి నెలా కొంత ఆర్థిక బరోసా కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు వివరించారు. అహర్నిశలు ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా కొనసాగుతూ ఉచితంగా వార్తా సేవ సమాచార సేవ అందిస్తున్న జర్నలిస్టులను అన్ని విధాల ఆదుకోవాలని కోరినట్లు చెప్పారు. పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు భారమవుతున్న నేపథ్యంలో న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దుస్సా చంద్రశేఖర్, నియోజక వర్గ అధ్యక్షుడు యాతాకుల మధుసూదన్, సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు కొమ్మగాని సైదులు గౌడ్, ఉపాధ్యక్షుడు బచ్చలకూరి వెంకన్న, ఆత్మకూర్(ఎస్) అధ్యక్షుడు కొండ రవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి సన్నిధిలో పూజలు చేసిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి పిఆర్‌టియు టిఎస్ ఆహ్వాన మేరకు చింతపల్లి మండలంలోని వివిధ పాఠశాలలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాలిరెడ్డి పాల్గొన్నారు. చింతపల్లి సాయి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద బ్రాహ్మణులు ఆశీర్వదించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేసి మేమంటో అందజేశారు. పిఆర్‌టియు నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# పచ్చిమేతతో అధిక పాల ఉత్పత్తులు

## – జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ మోతిలాల్
## – పాడి రైతులకు న్యూట్రిఫీడ్ విత్తనాల పంపిణీ
## – ముగిసిన పశుగ్రాస వారోత్సవాలు



రాజపేట, మేజర్‌న్యూస్ : పాడి పశువులకు పచ్చి మేత వేయడం అధిక పాల ఉత్పత్తులు సాధించవచ్చునని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ మోతిలాల్ పేర్కొన్నారు. రాజపేట మండల కేంద్రం ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో సోమవారం పశుగ్రాస వారోత్సవాలు ముగింపు సమావేశం పాడి రైతులతో నిర్వహించారు. ముందుగా పశుగ్రాస వారోత్సవాల ప్రతిజ్ఞ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మోతిలాల్ మాట్లాడుతూ పాడి పోషణ రైతులందరూ పప్పు జాతి పశుగ్రాసాలు సాగు చేయాలన్నారు. పప్పు జాతి పశుగ్రాసాలైన దశరథ గడ్డి, స్టైలు, మునగ,స్వీట్ పొటాటో, సుబాబుల్, లూసెర్న్, అలసంద పిల్లి పెసర మొదలైన పప్పు జాతి పశు గ్రాసాలను సాగు చేయాలన్నారు. దాంతో దాణ ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు వాడి పశువులు ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ గోపిరెడ్డి, రాజపేట మండలం పశు వైద్యాధికారి డాక్టర్ ఎం.చంద్రారెడ్డి, డాక్టర్ రామచంద్ర రెడ్డి,డాక్టర్ భాస్కర్, రాజపేట మిల్క్ సొసైటీ చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్, రాజపేట మిల్క్ చిల్లింగ్ సెంటర్ మేనేజర్ శేఖర్, కిషన్, కాకల్లా ఉదయ్, రామ్ చందర్ శ్రీశైలం, మహేష్, శ్రీకాంత్, ఆదర్శ రైతులు అంజిరెడ్డి ఐలేష్, లింగం పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

## – చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ
## – పలువురికి సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



మునుగోడు, మేజర్‌న్యూస్ : నిరుపేదలకు ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అని చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన మునుగోడు పట్టణానికి చెందిన సుమారు పదిమందికి సీఎం సహాయనిధి చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడినాక అనారోగ్యానికి గురి అయిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవ వలన వెంటనే సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మునుగోడు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, స్థానిక మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, యాదవ సంఘం మండల అధ్యక్షుడు సాగర్ల లింగస్వామి,బీసం విజయ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి అన్వర్, మాజీ ఎంపిటిసి సభ్యులు పందుల భాస్కర్, యువ నాయుకులు దుబ్బ ప్రభాకర్, కర్నాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సీఎంఆర్

## మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం



నిడమనూరు, మేజర్‌న్యూస్ : పేద ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ ఉంటుందని మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. నిడమనూరు మార్కెట్ కార్యాలయంలో సోమవారం మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు 4.45 లక్షల రూ. చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ నిరుపేదల కష్టాలను తీర్చడంలో నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్‌రెడ్డి రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉన్నారన్నారు. చెక్కులు పొందిన లబ్ధిదారులు ఎమ్మెల్యే జైవీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాసరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు నర్సింగ్ విజయ్ కుమార్, ఆలంపల్లి మైసయ్య, జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ కోట్ల సైదయ్య, మాజీ సర్పంచ్ చిలకాల గంగాధర్, మునగా చిన్న లింగయ్య, చెవుగొండి శంకర్, కోట్ల వెంకన్న, తుదితరులు పాల్గొన్నారు. పగడాల చంద్రమ్మ, దుర్గయ్య, గుండెపూరి పద్మ, అంజయ్య, మేకల నాగార్జున్ తదితరులకు చైర్మన్ సత్యం మార్కెట్ కార్యాలయంలో చెక్కులు అందజేశారు.

# చదువుకున్న పాఠశాలకు సహాయ సహకారాలు అందించడం హర్షణీయం

## మండల విద్యాధికారి టీ.మల్లేశం
## బీరెల్లిగూడెం గ్రామ వాస్తవ్యులు యంపల్ల స్వామికి అభినందనలు వెల్లువ



మునుగోడు, మేజర్‌న్యూస్ : చదువుకున్న పాఠశాలకు సహాయ సహకారాలు అందించడం హర్షణీయం అని మండల విద్యాధికారి టీ.మల్లేశం అన్నారు. మండలంలోని పులిపలుపుల ప్రాథమికోన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి బీరేల్లిగూడెం గ్రామ వాస్తవ్యులు యంపల్ల స్వామి పాఠశాలలో చదువుతున్న 130మంది విద్యార్థులకు సోమవారం తన వంతుగా రూ.50,000 రూపాయల విలువ చేసే ఐడెంటిటీ కార్డులు, టై, బెల్ట్స్, షూస్ పంపిణి కార్యక్రమానికి ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడినారు. తాను చదువుకున్న పాఠశాలకు ఏదో ఒకటి చేయాలనే దృఢ సంకల్పంతో, అంకితభావంతో ముందుకు వచ్చి పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు చేయూతను అందించడం అభినందనీయమన్నారు. చేయుతనందించిన ఎంపల్ల స్వామిని ఆదర్శంగా తీసుకొని ఇంకా కొంత మంది దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని తల్లిదండ్రులకు తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం దాతను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.కళావతి,మండల పిఆర్టియు అధ్యక్షులు సయ్యద్ యూసుఫ్ పాషా, రవీందర్, నాగరాజు, మేరీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలి

## డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్



నిడమనూరు, మేజర్‌న్యూస్ : రాజీవ్ యువ వికాస్ పథకాని వెంటనే ప్రారంభించి అర్హులైన వారికి ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు. సోమవారం నిడమనూరు మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు అండగా ఉండడానికి రాజీవ్ యువ వికాస్ పథకం తీసుకు వస్తున్నామని రాష్ట్రం ప్రభుత్వం తెలిపింది. జూన్ 02 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిరుద్యోగులకు పథకం ద్వారా నిధులు కేటాయిస్తామని ప్రకటించిది. కాని ఇంతవరకు మళ్ళీ ఈ పథకం గురించి ఎటువంటి ముందడుగు లేదు. ప్రభుత్వం వెంటనే రాజీవ్ యువ వికాస్ పథకానికి అధిక నిధులు కేటాయించి అర్హులైన నిరుద్యోగులకు న్యాయం చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు చంద్రశేఖర్, ధర్మారపు మధు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఘనంగా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బారి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, ఓబీసీ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్, చండూరు మార్కెట్ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మునుగోడు మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు, తాజా మాజీ సర్పంచులు మిర్యాల వెంకటేశ్వర్లు, జక్కలి శ్రీను యాదవ్, జాల వెంకటేశ్వర్లు, నడింపల్లి యాదగిరి, తాటికొండ సైదులు, మాదగొని రాజేష్ గౌడ్, పాలకూరి యాదయ్య, మండల నాయకులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, మందుల బీరప్ప, ఎస్సీ సెల్ మునుగోడు మండల అధ్యక్షుడు గాదెపాక అంజయ్య, బండారీ మల్లేష్, యువజన కాంగ్రెస్ నాయకులు మాదగోని రుషికేశ్ గౌడ్, ముత్యాలు, అనంత సాయి పాల్గొన్నారు.

## స్పందన నాట్య కళామండలి ఆధ్వర్యంలో

# పిచ్చయ్యకు ఘన సన్మానం

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌: స్థానిక స్పందన నాట్య కళామండలి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని టౌన్‌హాల్ నందు పౌరాణిక,జానపద, సాంఘీక నాటికలు,నాటకాలు ఏకపాత్రాభి నయాలు,నృత్య రూపకాలు,నృత్యాలు అనేక ప్రదేశాలలో ప్రదర్శించి అవార్డులు,రివార్డులు పొంది పేరు ప్రఖ్యాతలు గడించి ఇటీవల గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో విజేతగా నిలిచిన మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన గుంటి పిచ్చయ్యను పుష్పకిరీటం, శాలువా, మెడల్ షీల్డ్, సన్మానపత్రంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్పందన నాట్య కళామండలి అధ్యక్షులు కొట్టు లక్ష్మీ నారాయణ బాబు మాట్లాడుతూ డాక్టర్ గుంటి పిచ్చయ్యకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ రికార్డు రావడం నియోజక వర్గానికి,తెలంగాణ ప్రాంతానికి గర్వ కారణ మన్నారు. కార్యక్రమంలో ధూళిపాళ రామకృష్ణప్రసాద్,గొట్టె రామయ్య, గోకన పోయిన వెంకటేశ్వర్లు, జ్యోతి ప్రకాశం,తన్నీరు మల్లిఖార్జున్ రావు,సిఐ చరమందరాజు, ఏఎస్ఐ బలరాంరెడ్డి, కళాకారులు కంబాల శ్రీనివాస్,ధర్మూరి వెంకటేశ్వర్లు,దొంతగాని సత్యనారాయణ, గోపు చెలినమ్మ, సోమగాని రామన్న, కోల శ్రీనివాస్, చిలకరాజు లింగయ్య, కొట్టు రాము, వేల్పుల మోస, ఇందిరాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితిలో లేరు

### బిఆర్ఎస్ మండల నాయకులు గాడుదుల లింగరాజు యాదవ్




నూతనకల్, మేజర్‌న్యూస్ : 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు గాడుదుల లింగరాజు యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మోసపూరితమైన వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్లు జరుపుకునే మీటింగులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వచ్చే పరిస్థితి లేక తిరుమలగిరిలో జరుగుతున్న సీఎం రేవంత్ రెడ్డి మీటింగ్‌కు సూర్యాపేట జిల్లాలోని గ్రామాల నుండి పొదుపు సంఘాల మహిళలను భయపెట్టి, బ్లాక్ మెయిల్ చేసి మీకు రేషన్ కార్డులు కట్ చేస్తాం, మీ ఇంట్లో పింఛన్ కట్ చేస్తామని చెప్పి మీటింగ్‌కు తీసుకోలేకపోవడం సరి కాదని అన్నారు. ప్రజలను ఎన్ని రకాలుగా ఇబ్బంది పెట్టినా మీరు ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితి లేదని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.

# భూ నిర్వాసితులు వాహనాలు అడ్డగింత



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : చర్లగూడ ముంపు గ్రామం బాధితులు సోమవారం శివన్నగూడ ప్రాజెక్టుపై వాహనాలను అడ్డుకున్నారు. అనంతరం ప్రాజెక్టు ముందు టెంటు వేసి ధర్నా నిర్వహించారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, పునరావాసం కల్పించే వరకు ధర్నా నిర్వహిస్తామని వారు స్పష్టం చేశారు. ప్రాజెక్టు ప్రారంభమై 10 సంవత్సరాలు గడుస్తున్నా గాని పునరావసం కల్పించలేదని వాళ్ళు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అధికారులు అక్కడికి చేరుకొని భూ నిర్వాసితులకు వివరించారు. కలెక్టర్ నుండి స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు తాము దీక్ష విరమించమని భూ నిర్వాసితులు తేల్చి చెప్పారు. చింతపల్లి మండలం వర్మాల పరిధిలో పునరావాసం కల్పించే స్పష్టమైన ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు తమ ధర్నా నిర్వహిస్తామన్నారు. ప్రాజెక్టు దగ్గరికి తాసిల్దార్ శ్రీనివాసులు చేరుకొని భూ నిర్వాసితులను సముదాయించారు. అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ కృష్ణారెడ్డి పోలీసులను బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్లగూడ ముప్పు బాధితులు ఉన్నారు.

# జులై 31వరకు ఓపెన్ పది, ఇంటర్ అడ్మిషన్లు

### 2025-26 సం. దరఖాస్తులు ప్రారంభం

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : వివిధ కారణాలతో చదువు మధ్యలో మానివేసిన వారి కోసం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఓఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఓపెన్ టెన్త్, ఇంటర్ విద్యార్థులకు 2025-25 సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని జులై 31వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆసక్తి, అవసరం వున్నవారు అడ్మిషన్లు పొందాలని చెన్నైపాలెం ఉన్నత పాఠశాల కో ఆర్డినేటర్, సహాయ కో ఆర్డినేటర్లు ఉమ్మడి సైదిరెడ్డి,మాలోత్ దశరథ్ నాయక్‌లు తెలిపారు. చదువు మధ్యలో మానివేసిన వారికి ఇది వరమని వెంటనే అడ్మిషన్లు తీసుకొని కోర్సులు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఓపెన్ పదవ తరగతి అడ్మిషన్ల కోసం వారు చదివిన ఒరిజినల్ రికార్డు షీట్ టీసీ, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం,ఫోటో సమర్పించాలని, ఇంటర్ అడ్మిషన్ల కోసం పదవ తరగతి పాస్ ఒరిజినల్ మెమో, ఒరిజినల్ టీసీ, కులధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఫోటోతో అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. ఇంటర్ కోర్సు ఒకే సంవత్సరంలో పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. వివరాలకు చెన్నైపాలెం ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని లేదా 9849573645, 85559179పోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

# డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆయన సతీమణి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి, కుమారుడు సంకిత్ రెడ్డిలు కుంభం శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. అదేవిధంగా శాలవాతో సన్మానించి స్వీటు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆశీర్వదించిన ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బహుజనగణమన పుస్తక ఆవిష్కరణ



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ వాసి, ప్రముఖ కవి రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షులు, జూలూరు గౌరీ శంకర్ రాసిన దీర్ఘ కవిత "బహుజన గణ మన" పుస్తకాన్ని సోమవారం 21వ వార్డులో మాజీ కౌన్సిలర్ కట్టబోయిన జ్యోతి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు పాల్గొని ఆవిష్కరింప చేశారు. బీసీల కవితాత్మక తాత్విక నినాదమే బహుజన గణ మన అని, అందరూ ఏకం కావాలనీ గౌరీ శంకర్ పిలుపు నిచ్చారన్నారు. ఈ ప్రపంచం మనది కాదని, మన ప్రపంచాన్ని మనమే నిర్మించుకోవాలని పుస్తకంలో తన కవిత ద్వారా పిలుపునిచ్చినట్లు పలువురు వక్తలు తెలిపారు. కార్యక్రమంలో పొట్ట జగన్మోహన్ రావు, బొడ్డు వీరయ్య, కస్తూరి రాములు, పెండెం వెంకటేశ్వర్లు, తిపిరి శెట్టి రాజు, సుందరి శ్రీనివాస్, దేశ బోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**పెన్షనర్స్ భవనంలో**

కోదాడలోని పెన్షనర్స్ భవనంలో కోదాడ రచయితల సంఘం, విశ్రాంత ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో జూలూరి గౌరీశంకర్ రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు, కవి, విమర్శకులు "బెల్లంకొండ ప్రసేన్, కోదాడ రచయితల సంఘం అధ్యక్షులు పుప్పాల కృష్ణమూర్తి, రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య, తెలుగు తెలుగు అధ్యాపకుడు, కవి వేముల వెంకటేశ్వర్లు,సరికొండ నరసింహరాజు, పందిరి రఘు, వరప్రసాద్, నర్సయ్య, బి. ఆర్. కె.మూర్తి, వేముల కోటయ్య, ఏ.వీరబాబు, నరసయ్య, జగన్నాథం, బిక్షం, నరసింహారావు కవులు రిటైర్డ్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# గుజ్జ బాలరాజును పరామర్శించిన గొంగిడి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : పెద్దకంధుకూర్ ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ కంపెనీలో ఇటీవల జరి గిన ప్రమాదానికి గురై సికింద్రా బాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తాళ్ళగూడెం గ్రామానికి చెందిన గుజ్జ బాలరాజుని పరామర్శించి ఆరోగ్య పరిస్థితుల పై వైద్యులతో మాట్లాడి తెలుసు కున్న మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి.

# విద్యార్థులకు బ్యాగులు, నోట్ బుక్స్ పంపిణీ



కోదాడ, మేజర్‌న్యూస్ : అనంతగిరి మండలంలోని వాయిల సింగవరం గ్రామంలోని ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న 200 మంది విద్యార్థులకు ఎన్ఆర్ఐ కొల్లు శ్రీనివాసరావు, మిత్రులు ఎస్వీ విద్యాసంస్థల వైస్ చైర్మన్ గద్ద రఘు, త్రిపురవరం స్కూల్ అసిస్టెంట్ దాములూరి సుబ్బారావులు ఆధ్వర్యంలో సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఆశాజ్యోతి ఫౌండేషన్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ మరియు బ్యాగులు అందించడం అభినందనీయం అన్నారు. ఎక్కడో అమెరికాలో ఉండి తను చదువు కున్న స్కూలుకి ఏదో ఒకటి చేయాలని ప్రతి సంవత్సరం ప్రతి విద్యార్థికి రెండు లక్షల విలువ చేసే బ్యాగులు నోట్ బుక్స్ పంపిణీ చేయడం గొప్ప విషయమని ఎంఈఓ శ్రీనివాసరావు అభినందించారు. ప్రతి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు స్కూలు బ్యాగులు నోట్ బుక్స్ పంపిణీ చేయడానికి సహకరిస్తున్న గ్రామస్తులైన గద్దె రఘు మరియు దాములూరు సుబ్బారావు లను ఎంఈఓ సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో స్కూలు హెచ్ఎం చలసాని శేఖర్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం బావ సింగ్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సుంకర వీరమ్మ, మాజీ సర్పంచ్ వెంపటి వెంకటేశ్వరరావు అధ్యాపకులు జ్యోతి వెంకటేశ్వర్లు రాంబాబు సత్యనారాయణ హుస్సేన్, గ్రామస్తులు గుండ్లపల్లి వెంకన్న, నందిగామ శ్రీనివాస్, మేకల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### కోదాడ నియోజకవర్గ స్థాయి

# రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలి




కోదాడ, మేజర్‌న్యూస్ : సిపిఎం పార్టీ కోదాడ నియోజకవర్గ రాజకీయ శిక్షణ తరగతులు జులై 19, 20 తేదీల్లో కోదాడలో జరగనున్నాయని, ఈ శిక్షణా తరగతులు జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సుందరయ్య భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై భవిష్యత్తు పోరాటాలు నిర్వహించేందుకు ఈ శిక్షణ తరగతులలో కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రెండు రోజులపాటు జరిగే శిక్షణ తరగతులకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి గారు హాజరవుతారని తెలిపారు. ఈ శిక్షణా తరగతులు జయప్రదానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిల్లా జిల్లపల్లి నరసింహారావు, చిలుకూరు సిపిఎం మండల కార్యదర్శి నాగాటి రాములు, కోదాడ మండల కార్యదర్శి అలసగాని బ్రహ్మయ్య, సిపిఎం సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, కోదాడ పట్టణ కమిటీ సభ్యులు దాసరి శీను, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య


# ముమ్మరంగా సాగుతున్న పిఆర్టియు సభ్యత్వ నమోదు

## ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా

## ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి పిఆర్టియు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీకి ఘనంగా సన్మానం




చింతపల్లి, మేజర్‌న్యూస్ : పిఆర్‌టియు చింతపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి విశిష్ట అతిధిగా మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. పిఆర్టియు సంఘం ఒక విశ్వాసం ఒక భరోసాతో ముందుకు వెళుతుందని, రాష్ట్రంలో 80 శాతం ఉపాధ్యాయుల మెంబర్‌షిప్ కలిగిన అతిపెద్ద సంఘంగా కొనసాగుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. గత ఎమ్మెల్సీల కంటే భిన్నంగా ఈమధ్య అఖండ మెజారిటీతో గెలిచిన పిఆర్‌టియు ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ప్రతి రోజూ ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారనీ, ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయుల, స్కూల్ అసిస్టెంట్ల పోస్టుల భర్తీకి ప్రమోషన్లకై సీఎం వద్దకు ఫైలు వెళ్లే విధంగా స్వయంగా కృషి చేసినారనీ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు, 010 ద్వారా వేతనాలు, 317 ఫైల్ క్లియరెన్స్ వచ్చే విధంగా కృషి చేసినారనీ, పెండింగ్ బిల్లులు కోసం 1200 కోట్లు రిలీజ్ అయ్యేవిధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తున్నారనీ తెలిపారు. కొద్ది రోజుల క్రితం 180 కోట్లతో మెడికల్ బిల్లులన్నీ క్లియర్ చేయించినారు. సంఘం ఉద్యోగ సంఘాలతో జేఏసీగా ఏర్పడి పెండింగ్ డిఏలు, మెరుగైన పిఆర్సి ఇప్పించడానికి ప్రభుత్వం పై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. ఎమ్మెల్సీ కృషి వల్ల త్వరలోనే ఉపాధ్యాయులందరికీ కార్పొరేట్ స్థాయిలో చికిత్స కోసం హెల్త్ కార్డు వస్తుందని తెలిపారు. 2003 ఉపాధ్యాయుల పాత పెన్షన్ కోసం, సిపిఎస్ రద్దు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుంది. బీఈడీ అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పిఎస్ హెచ్ఎం ప్రమోషన్లు వచ్చే విధంగా కృషి చేస్తున్నది. కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే విధంగా సంఘం కృషి చేస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు కోసం స్వయంగా ఎమ్మెల్సీ పాల్గొని ఉపాధ్యాయుని ప్రోత్సహిస్తూ గతంలో ఎప్పుడు లేని విధంగా పెద్ద ఎత్తున విద్యార్థులు పాఠశాలలో చేరే విధంగా కృషి చేయడం జరిగింది. పాఠశాలలో ఫ్రీ కరెంట్, స్కావెంజర్ నియామకము పిఆర్‌టియు కృషివల్లే జరిగింది. పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించే విధంగా సంఘం ప్రాతినిధ్యం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు చింతపల్లి మండల అధ్యక్షులు పాల్వాయి వాసుదేవ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బసవరాజ్ శ్రీనివాస్, మండల గౌరవ అధ్యక్షులు మారెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, ప్రాథమిక సభ్యులు కృష్ణా రెడ్డి, యాదయ్య ఝాన్సీ, రమాదేవి, పద్మావతి పాల్గొని పెద్ద ఎత్తున మెంబర్షిప్ చేయడం జరిగిందని తెలిపారు.

# కవితకు మల్లన్న క్షమాపణ చెప్పాలి



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం కేంద్రంలోని బిఆర్ఎస్ నాయకులు మేడి లింగయ్య, పోలేపల్లి యాదయ్య, మైదాస్ లింగస్వామి ని ధర్నా నిర్వహిస్తారని ముందు తెలుసుకున్న పోలీసులు సోమవారం గుర్రంపోడ్ పోలీసులు వారిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మేడి లింగయ్య మాట్లాడుతూ ఆడబిడ్డలను ఎంతగానో గౌరవించే తెలంగాణలో చట్టసభ సభ్యుడిగా ఉన్న వ్యక్తి హేయమైన వ్యాఖ్యలు చేయడం దారుణమని, తక్షణం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలి యాస్ చింతపండు నవీన్‌కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని తెలం గాణలో ఆడ బిడ్డ పై నోటికి వచ్చినట్టు అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని అన్నారు. ఒక బీసీ బిడ్డ అయ్యుండి బీసీల కోసం పోరాడుతున్న ఎమ్మెల్సీ కవిత పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బీసీ సమాజం నిన్ను క్షమించాదని చెప్పారు. బీసీల కోసం ఎవరు పోరాడిన స్వాగతించే విధంగా ఉండాలి కానీ ఈ లాంటి వ్యాఖ్యలు చేసి సమాజానికి ఎలాంటి సందేశం ఇవ్వాలి అనుకుంటున్నావని ప్రశ్నించారు. బీసీ బిడ్డ బీసీల కోసమే మాట్లాడాలని ఎక్కడ రాసి పెట్టిందని, రాజ్యాంగంలో లేదు కవిత బీసీల పట్ల నిలబడి బీసీల కోసం నిలబడి నిరంతరం కొట్లాడుతూ బహుజన నాయకురాలు కవిత అన్నారు. తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్క ఆడబిడ్డ తీన్మార్ మల్లన్న నీకేమైనా చీము నెత్తురు రక్తం ఏమైనా ఉంటే బహిరంగ క్షమాపణ చెప్పు ఇంకొక ఆడబిడ్డ జోలికి పోకుండా నీకు తగిన బుద్ధి తెలంగాణ ఆడబిడ్డలు చెప్తారని హెచ్చరించారు. ప్రజాస్వా మ్యంలో ఇలాంటి వ్యాఖ్యలకు తావు లేకుండా వెంటనే ప్రభుత్వం, మహి ళా కమిషన్ స్పందించి కఠిన చర్యలు తీసుకొని సంస్కృతిని కాపాడాలని అన్నారు. చింత పండు నవీన్ నువ్వు వెంటనే కవితకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవంతిపురం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల పరిధిలో ఉన్న గట్టును తొలగించాలని

# నల్లగొండ జిల్లా కలెక్టర్‌కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టర్‌కి మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల పరిధిలో ఉన్న గట్టును తొలగించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా కమిటీ సభ్యుడు ఖమ్మంపాటీ శంకర్ మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలో అవంతిపురం గ్రామంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో గట్టు ఉండడం వల్ల విషపూరితమైన పాములు తేళ్లు సంచరిస్తూ విద్యార్థినిలు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు రెండు రోజుల క్రితం విషపూరితమైన పాము పాఠశాలలో చొరబడి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసిందన్నారు గట్టు ఉండటం వల్ల గిరిజన విద్యార్థులు ఆడుకోవడానికి ఆట స్థలం లేక మానసిక శారీరిక దృఢత్వాన్ని కోల్పోగలుగుతున్నారన్నారు. అదేవిధంగా గిరిజన బాలికల పాఠశాలలో పురుష ఉపాధ్యాయుడు ఉండడం వల్ల విద్యార్థినిలు ఇబ్బందికి గురవుతున్నారు. కావున జిల్లా కలెక్టర్ గిరిజన విద్యార్థుల పట్ల శ్రద్ధతో ఆశ్రమ పాఠశాల పరిధిలో ఉన్న గట్టును తొలగించి మహిళా విద్యాసంస్థలో పురుష ఉపాధ్యాయుని కాకుండా మహిళా ఉపాధ్యాయురాలను నియమించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన తిరుమలగిరి అశోక్



మిర్యాలగూడ టౌన్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్లకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించడానికి హర్శిస్తు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రాజకీయ రిజర్వేషన్లకు అమలుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించడం శుభసూచకమని అన్నారు బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు జరిగితే దేశంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శవంతంగా ఉంటుందని ఆయన అన్నారు అలాగే ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పించి బలహీన వర్గాలకు ప్రభుత్వం అండగా ఉండాలని ఉన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షునికి ఘనస్వాగతం



చిట్యాల, మేజర్‌న్యూస్ : బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్.రామచంద్రరావు ఎన్నికైన తర్వాత నల్గొండ జిల్లా పర్యటనకు మొదటిసారిగా వచ్చిన సందర్భంగా సోమవారం చిట్యాల పట్టణ కేంద్రంలో బిజెపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు మాజీ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ ,బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గొంగడి మహేందర్ రెడ్డి, నకిరికల్ నియోజకవర్గ ఇన్చార్జ్ నకిరేకంటి మొగులయ్య, చిట్యాల పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు మాసా శ్రీనివాస్, చికిలంమెట్ల అశోక్, కన్నెబోయిన మహాలింగం, రుద్రవరం లింగస్వామి, కూరెళ్ళ శ్రీను, బొడిగ అశోక్, పల్లె వెంకన్న, గంజి గోవర్ధన్, పీక వెంకన్న పాల్గొన్నారు.

# యాదగిరి నరసన్న సేవలో ప్రముఖులు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు బండ ప్రకాష్ తెలంగాణ డిప్యూటీ చైర్మన్ శాసనమండలి తెలంగాణ (కుటుంబ సమేతంగా) హర్కార వేణుగోపాలరావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రోటోకాల్, ప్రజా సంబంధాల సలహాదారులు వీరికి ఆలయ ఈవో ఎస్. వెంకట్రావు ఐఏఎస్ వీరి ఆధ్వర్యంలో దర్శన, ఆశీర్వచన ఏర్పాట్లు వీరికి ఆలయ అర్చకులు స్వాగతం పలికి, అనంతరం వేదమండపంలో, వేద పండితులు, వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా డిఈఓ దోర్బల భాస్కర్ శర్మ స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదం అందజేశారు.

